MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 23-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# శభాష్ సర్పంచ్ సంతోష్ యాదవ్

- ప్రజలకిచ్చిన హామీ.. ప్రమాణ స్వీకారం రోజునే అమలు.
- అలుపెరుగని ప్రజాసేవ.. నిత్యం గ్రామంపైనే ఆలోచన.
- జననీరాజనాల నడుమ సంతోష్ యాదవ్ కు ఆశీర్వాదం
- అధికారులు, ప్రజల నడుమ స్వీకరించిన పదవి బాధ్యతలు.
- ప్రజల సంక్షేమానికి అంబులెన్స్ వితరణమర్రిగూడ

మండలంలోని యరుగండ్లపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన, సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మరోసారి, తన మానవత్వాన్ని చాటుకున్నారు.. పదవి లేని సమయంలో కూడా నిత్యం, ప్రజల గురించి ఆలోచన చేసే సంతోష్ యాదవ్, పదవి చేపట్టిన రోజునే మరోసారి ప్రజలపై తనకున్న ప్రేమను నిరూపించుకున్నారు.

9లో







# అభివృద్ధే దిశగా శివన్నగూడ...



**హామీల అమలుకు నూతన పాలకవర్గం ముందడుగు.**

**సర్పంచ్ రాపోలు యాదగిరితో శివన్నగూడెం అభివృద్ధి.**

మండలంలోని శివన్నగూడ గ్రామనూతన పాలకవర్గం అధికారికంగా, కొలువుదీరడం ద్వారా గ్రామ పరిపాలనలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.

మిగతా 9లో

# నిబంధనలు అతిక్రమించిన వాహనాలకు భారీ జరిమానా లైసెన్సులు రద్దు

**మంచిర్యాల,** మంచిర్యాల జిల్లా లో నిబంధనలు అతిక్రమించిన వాహనాలకు భారీ జరిమానా విధించామని డ్రైవర్లకు లైసెన్సులు కూడా రద్దు చేశామని ఇంచార్జ్ రవాణా శాఖ అధికారి సిహెచ్ రంజిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి, 2025 నుంచి నేటి వరకు పలు రకాల వాహనాలపై 1027 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో సుమారు 48 లారీలకు ఓవర్ లోడ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 77 వాహన డ్రైవర్ల లైసెన్సులు సస్పెండ్ చేయడం జరిగిందని, టాక్స్ రూపంలో పెనాల్టీ రూపంలో జరిమానా రూపంలో 27 కోట్ల 92 లక్షలను జిల్లా లో వసూలు చేయడం జరిగిందన్నారు. రవాణా శాఖ కొత్త చట్టాల ప్రకారం రెండవసారి ఓవర్ లోడుతో పట్టుబడితే ఆరు నెలలు వరకు వాహన పర్మిట్ రద్దు చేయబడుతుందని వాహనదారులు చట్టాలను అనుసరించాలని కోరారు.

# తూర్పుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా నాగవరం వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం...

**దేవరకొండ టౌన్ డిసెంబర్ 22 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి** తూర్పుపల్లి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని తూర్పుపల్లి నూతన గ్రామ సర్పంచ్ నాగవరం వెంకటేశ్వరరావు అన్నారు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల తో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. స్పెషల్ ఆఫీసర్ సెక్రెటరీ లు ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచ్ నాగవరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో గతంలో సర్పంచ్ గా చేసిన తనకు గ్రామ అభివృద్ధి సంక్షేమం పట్ల పూర్తి అవగాహన ఉందని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ దేవరకొండ పట్టణానికి అతి సమీపాన ఉన్నటువంటి పెద్ద గ్రామపంచాయతీ అయిన తూర్పుపల్లిని మరింత అభివృద్ధిగా తీర్చిదిద్దడం



కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గా అంకూరి సురేష్ లతోపాటు వార్డు సభ్యులను స్పెషల్ ఆఫీసర్ సెక్రెటరీ ప్రమాణ స్వీకారం చేయించగా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాటూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు 350 మందితో ముందస్తు సంబరాలు..

**ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**త్రిపురారం,క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా, త్రిపురారం మండలం మాటూరు గ్రామంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని తాకుతున్న నేపథ్యంలో, మాటూరులో ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఈ కార్యక్రమాన్ని పాస్టర్ ధానావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామానికి చెందిన పిల్లలు, మహిళలు, పెద్దలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 350 మందికి పైగా హాజరైన ఈ వేడుకల్లో పాల్గొన్న వారు కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ పండుగకు ఘన స్వాగతం పలికారు. ఈ




సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు వాస్తవ్యులు పాస్టర్ ఏలీయా నాయక్ క్రిస్మస్ పండుగ ఆవిర్భావం, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. మాటూరు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ ధానావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, పిల్లల నృత్యాలు, క్రిస్మస్ నాటికలు విజయవంతంగా నిర్వహించగలిగినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కోసం తాను పడ్డ శ్రమ, ప్రజల భాగస్వామ్యంతో సార్థకమైందని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సుమారు 350 మందికి చికెన్‌తో భోజన ఏర్పాట్లు చేశారు. అలాగే ఇటీవల మాటూరు గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి వెంకట్రాం నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ధానావత్ పత్తి నాయక్, ధానావత్ మోతీలాల్ నాయక్, ఇస్రాం సైదులు సార్, యువ నాయకులు ధానావత్ రతన్ నాయక్, కలకొండ శివశంకర మల్లయ్య తదితరులను కూడా పాస్టర్ బాలు నాయక్, వినీత దంపతులు శాలువాలతో సత్కరించారు. పలువురు గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేశారు.

# భీమిడి ప్రదీప్ జీ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**చౌటుప్పల్.డిసెంబర్ 22. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, ఎస్ లింగోటం నూతన గ్రామ సర్పంచిగా భీమిడి ప్రదీప్ జీ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన ఎస్ లింగోటం గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ ని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ నాయకులు వారిని మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మొగదాల రమేష్ గౌడ్,చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థ వెంకట్ రెడ్డి, తోర్పునూరి రవి గౌడ్,ఎస్ లింగోటం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.



# కొడాలకు ప్రజలు పట్టం.. సర్పంచ్ గా ఆశీర్వాదం..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నిత్యం ప్రజాసేవలో మునిగే కొడాల బ్రదర్స్ కు, ప్రజలు పట్టం కట్టారు. కొడాల వెంకట్ రెడ్డి, అల్వాల్ రెడ్డిలు చేసిన ప్రజా సేవకు ప్రజలందరూ కలిసి, సర్పంచ్ గా గెలిపించి ఎన్నుకున్నారు. ప్రజా క్షేత్రంలో వెంకట్ రెడ్డి, అల్వాల్ రెడ్డిలకు ఎదురులేదనే చెప్పుకోవాలి. పెద్దవాడైన వెంకట్ రెడ్డి రాజాపేట తండా గ్రామంలో జనరల్ రిజర్వేషన్ లో, సర్పంచ్ గా పోటీలో నిలబడ్డారు. కొడాల బ్రదర్స్ చేసిన సేవలను నెమరేసుకుంటూ, ప్రజలు సర్పంచ్ గా వెంకట్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ నేపథ్యంలో సోమవారం వెంకట్ రెడ్డి, గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్నారు. అధికారుల సమక్షంలో, ప్రజల నడుమ వెంకట్ రెడ్డి సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. కొడాల బ్రదర్స్ సేవలకు, ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారు.. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామంలో, పాలక వర్గం చెట్లను నాటారు. పచ్చదనం పరిశుభ్రతకు, తాము ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్బంగా సర్పంచ్ కొడాల వెంకట్ రెడ్డి అన్నారు.

# కొలువుతీరిన నూతన పాలకవర్గాలుఉప సర్పంచ్ గా వల్లాల రాధాకృష్ణ

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** డిసెంబర్ 22 నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలవర్గాలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామ పంచాయతీలలో సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణాస్వీకారం ను స్పెషల్ ఆఫీసర్ నిర్వహించారు. నూతన సర్పంచిగా మాలోత్ కళావతి ఉప సర్పంచ్ గా వల్లాల రాధాకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆయా పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు,పలు చోట్ల పంచాయతీ కార్యదర్శులు సభ్యులతో,ప్రమాణాస్వీకారం చేయించారు. ప్రమాణాస్వీకార అనంతరం సంబురాలు నిర్వహించారు. పంచాయతీ పాలకవర్గాల తొలి సమావేశంను నిర్వహించారు. సమావేశంలో ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ గ్రామమును వార్డు మెంబర్లు అన్ని పార్టీ నాయకులతో కలిసి తెలంగాణలో నెంబర్ వన్ గ్రామంగా నిలుపుతానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్న పూసల సీతారాములు నెల్లూరు భద్రయ్య మొదలు ఉన్నవారు పాల్గొన్నారు



# విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి





తూప్రాన్ పేట ఎంజేపీటీ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

విద్యార్థులు గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు...

ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శిరీష

**చౌటుప్పల్.డిసెంబర్ 22. క్రైమ్ మిర్రర్:** ప్రతి విద్యార్థి గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలని ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ శిరీష ఆధ్వర్యంలో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శిరీష ఉపాధ్యాయులతో కలిసి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలు, గణిత శాస్త్ర నమూనాలు, ఆకారాలు, సంఖ్యల సార్వత్రిక భాషల నమూనాలను పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ లో ప్రదర్శించి తమ ప్రతిభ పాటవాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శిరీష మాట్లాడుతూ ... భారతదేశానికి గణితంలో సుదీర్ఘమైన ప్రస్థానం ఉందని తెలిపారు. 12 సంవత్సరాల వయసులోనే గణితంలో అనేక సూత్రాలను కనుగొని రామానుజన్ గుర్తింపు పొందారని విద్యార్థులకు తెలిపారు. నిత్య జీవితంలో గణిత వినియోగం, ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని గణితం పట్ల భయాన్ని పోగొట్టుకొని, నైపుణ్యం పెంపొందించుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ సూచించారు. గణిత శాస్త్రం ద్వారా వివిధ పోటీ పరీక్షల్లో విజయాన్ని చాలా సులభంగా సాధించగలిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి గణితశాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి సాధన చేసి, పట్టు సాధించి విజయ అవకాశాలను మెరుగుపరుచుకొని సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంపై మక్కువ పెంచుకొని అనేక మార్గదర్శక సూత్రాలు రూపొందించారని, నేటికీ ప్రపంచంలో వారి సూత్రాలను అమలు పరచడం వారి కృషికి నిదర్శనమని చెప్పారు. భారతదేశ ప్రభుత్వం రామానుజన్ సేవలను గుర్తించి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించి వారి సేవలకు గుర్తింపు ఇచ్చారని కొనియాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ అడుగుజాడల్లో పయనించి గణితంలో ప్రతిభ కనబరిచి అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు. గణిత ఉపకరణాలను తయారు చేసిన విద్యార్థులను ఆమె అభినందించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్స్,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బోయపల్లి సురేందర్ అకాలమరణం ఊహించనిది

కుమారుడి ప్రమాణస్వీకారం రోజే తండ్రి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూర్ మండలం తుమ్మలపల్లి మాజీ గ్రామ సర్పంచ్ బోయపల్లి సురేందర్ అకాల మరణం ఊహించనిదని, కుమారుడు బోయపల్లి సురేష్ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసే రోజే తన తండ్రి సురేందర్ మరణించారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. సురేందర్ మరణించారన్న వార్త తెలియగానే సోమవారం చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న సురేందర్ కుమారుడు బోయపల్లి రమేష్ ను, ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన బోయపల్లి సురేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు... అకాల మరణానికి చింతిస్తూ మాజీ సర్పంచ్ గా పనిచేసిన బోయపల్లి సురేందర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు.. తన ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి ఎల్లవేళలా సపోర్టుగా ఉంటానన్నారు... ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు...



నూతనకల్ మండలం దిర్శనపల్లి గ్రామ సర్పంచిగా పాండవుల లింగయ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరితో పంచాయితీ రాజ్ ఏఈ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండవుల లింగయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక ప్రణాళికతో గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా వచ్చేసంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చూస్తానని అన్నారు.ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో గ్రామానికి ఎక్కువ నిధులు తెచ్చి అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు.



# అంబరానంటిన సంతోష్ యాదవ్ సంబరాలు..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-**మండలంలోని యరుగండ్లపల్లి సర్పంచ్ ల ఎన్నికలు, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మారుమోగాయి.. మునుగోడు నియోజకవర్గ స్థాయిలో, జోరును తలపించిన యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో, అసలైన ఫలితాలను ఇచ్చి ప్రజా నాయకుడుకి పట్టం కట్టింది. నిత్యం ప్రజల్లో మెదిలే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వల్లల సంతోష్ కు ప్రజలు సర్పంచ్ బాధ్యతలు అప్పజెప్పారు. ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడే, సంతోష్ యాదవ్ కు జనం నీరాజనాలు పడుతున్నారు. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే సంతోష్ యాదవ్, ప్రమాణ స్వీకారాన్ని గ్రామ ప్రజలు సంబరంలా జరుపుకుంటున్నారు. కళాకారుల బృందాలతో, డప్పు చప్పుళ్లతో ఊరంతా దద్దరిల్లిపోయింది. బిఆర్ఎస్ పార్టీ పాటలతో, కళాకారుల నృత్యాలతో ఆనందాల మధ్య సంతోష్ యాదవ్ ప్రమాణ స్వీకారం ప్రారంభమైంది. స్థానికుడైన సంతోష్ కి పట్టం కట్టి, ప్రజలు తమ బాధ్యతను పూర్తి చేశారు. గ్రామ అభివృద్ధితో యరుగండ్లపల్లిని జాతీయ స్థాయిలో నిలపాలని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల కోరికే సంతోష్ మదిలో మెదులుతూ, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషికై, ఇప్పటికే ప్రణాళికలు వేశారు సంతోష్ యాదవ్. వల్లల గెలుపును గ్రామం మొత్తం పండగలా జరుపుకుంటున్నారు..

# గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వంగూరు ప్రిన్సిపల్ అశ్విని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకుల పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో 5వ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు 2026-27 సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2025 డిసెంబర్ 21 నుండి 2026 జనవరి 21 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉదయం 11 నుంచి 1 వరకు ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డు కులం, ఆదాయం ధృవపత్రాలు పాస్ ఫోటో విద్యార్థి సంతకంలో మీ సేవ కేంద్రంలో ఇచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

# ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పరకాల స్వామి గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. చాలా నిరుపేద కుటుంబం, సమాచారం అని తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకాన్ని వమ్ము చేయను..

పార్టీలు కాదు..గ్రామ అభివృద్ధి లక్ష్యం..

అక్నాపూర్ గ్రామ సర్పంచ్ కౌకుంట్ల అరుణబందయ్య గౌడ్..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రభుత్వ సహకారంతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, నూతనంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన అక్నాపూర్ గ్రామ సర్పంచ్ కౌకుంట్ల అరుణబందయ్య గౌడ్ అన్నారు.సోమవారం నవాబ్ పేట్ మండలం అక్నాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అరుణ బందయ్య గౌడ్, ఉపసర్పంచ్ సంజీవులు,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీవో విజయ్ కుమార్ హాజరై నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈసందర్భంగా నూతన సర్పంచ్ అరుణబందయ్య గౌడ్ మాట్లాడుతూ నూతనంగా నాతో పాటు ఎన్నికైన ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామ ప్రజలకు ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా పనిచేస్తానన్నారు.గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వృథా చేయబోనని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి ప్రతి అంశంలో తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తి స్తానని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బందయ్య గౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రకళ,మాజీ సర్పంచులు,గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లను అభినందించిన సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని నూతనంగా ఎన్నికైన సీపీఐ సర్పంచ్ లు కురిమిద్దే వినోద శ్రీనివాస్, ముత్యాల అంజయ్య, లను ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, రావుల ప్రశాంత్ లను సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు లు అభినందనలు తెలిపారు. వారిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల విశ్వాసం తో బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు గ్రామాభివృద్ధి నీ మన లక్ష్యం గా పెట్టుకుని పని చేయాలని ఆయన సూచించారు. పారదర్శక పాలన సంక్షేమ పథకాలు సమర్థాములు మౌలిక సదుపాయాలు మెరుగుదలపై దృష్టి సారించాలని కోరారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తాయని అన్నారు. సంస్థాన్ నారాయణపురం సీపీఐ మద్దతు తో విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ నాయకులు కలకొండ సంజీవ, బి. జగన్, పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మన కుటుంబం” కుటుంబ సమ్మేళనం



కృతజ్ఞత, గౌరవం, అనుబంధానికి హృదయస్పర్శతో కూడిన వేడుక

**అనంతపురం, డిసెంబర్ 22(క్రైమ్ మిర్రర్):** రక్త సంబంధాల విలువను, తరతరాల అనుబంధ బలాన్ని మరోసారి చాటిచెప్పిన కార్యక్రమం “మన కుటుంబం” కుటుంబ సమ్మేళనం. దాదాపు ఐదు తరాల కుటుంబ సభ్యులు ఒకే వేదికపై కలుసుకుని ప్రేమ, గౌరవం, ఐక్యతతో బంధాలను మరింత బలపరుచుకున్న ఈ భావోద్వేగ వేడుకలు డిసెంబర్ 20 మరియు 21, 2025 తేదీలలో అనంతపురంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. చాలా కాలం తర్వాత కుటుంబ సభ్యులందరూ ఒకే చోట చేరడంతో వేదిక అంతా ఆనందం, ఆప్యాయత, జ్ఞాపకాలతో నిండిపోయింది. పెద్దల ఆశీర్వాదాలు, పిల్లల నవ్వులు, సోదరసోదరీమణుల మధ్య అనుబంధం ఈ సమ్మేళనాన్ని ఒక చిరస్మరణీయ అనుభూతిగా మార్చాయి.ఈ కుటుంబ సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది తల్లిదండ్రుల సత్కారం. తమ పిల్లలను మంచి విలువలతో పెంచి, కుటుంబానికి బలమైన పునాది వేసిన అన్ని తల్లిదండ్రులను వారి కుమారులు, కుమార్తెలు కృతజ్ఞతాభావంతో సత్కరించారు, అలాగే తమ జీవితాలకు మార్గదర్శకులుగా నిలిచినందుకు కృతజ్ఞతాభివందనం చేశారు. ఈ సందర్భంగా పలువురి కళ్లలో ఆనందభాష్పాలు మెరిసి, వేదికంతా భావోద్వేగంతో నిండిపోయింది. “మా జీవితాలకు మీ ఆశీర్వాదమే మా బలం” అన్న మాటలు ప్రతి కుటుంబ సభ్యుని హృదయాన్ని తాకాయి. అలాగే, ఈ మహత్తర కార్యక్రమాన్ని ఆలోచించి, ప్రణాళికాబద్ధంగా నిర్వహించి, అన్ని కుటుంబ సభ్యులను ఒకే గూటి కింద కలిపిన నిర్వాహకులను కూడా ప్రత్యేకంగా సత్కరించారు. కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు డా. తలారి నరేష్ కుమార్, తలారి అంజయ్య, తలారి మురళి, తలారి జనార్దన్, పిట్ట పవన్ కుమార్, చరణ్ కుమార్, హరిష్ కుమార్, మాధవి, తలారి విష్ణు వర్ధన్, సాయి కృష్ణ, దిలీప్ కుమార్, తలారి దీప్తి, నాగేంద్ర , వారికి కుటుంబ పెద్దలు మరియు సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సమూహ ఫోటోలు, కలిసి భోజనం, ఆత్మీయ సంభాషణలు, భావోద్వేగ వీడ్కోలు మధ్య ఈ కుటుంబ సమ్మేళనం ముగిసింది. వచ్చే తరాలకు కుటుంబ విలువలు, ఐక్యత, పరస్పర గౌరవం ఎంత ముఖ్యమో గుర్తుచేసిన ఈ “మన కుటుంబం” కుటుంబ సమ్మేళనయి తరతరాల అనుబంధానికి చిరస్మరణీయ మైలురాయిగా నిలిచింది. ఈ కుటుంబ కలయికలో సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు, పోటీలు అందరినీ ఉత్సాహపరిచాయి. నిర్వహించిన పోటీల్లో విజేతలు ఇలా ఉన్నారు: పిల్లల చిత్రలేఖన పోటీ: ప్రాచిసహస్ర %–% మొదటి బహుమతి ట్రెజర్ హంట్: పిట్ట పవన్ కుమార్, వారి బృందం పిల్లల ఉత్తమ నృత్య ప్రదర్శన: హిమానిక %ఒ% మాహి మాన్విత్ కరాటే పోటీ: సహిష్ణ శరవణ్ మ్యూజికల్ చైర్స్ (పిల్లలు): హిమానిక మ్యూజికల్ చైర్స్ (పెద్దలు): శాంతి సమూహ ఫోటోలు, కలిసి భోజనం, హృదయపూర్వక సంభాషణలతో ఈ కుటుంబ సమ్మేళనం ముగిసింది. కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, ఐక్యత ఎంత ముఖ్యమో తదుపరి తరాలకు చాటిచెప్పిన ఈ “మన కుటుంబం” సమ్మేళనయి అనుబంధాలకు అద్దం పట్టిన ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది.

# ఎన్ఐటిలో సీటు పొందిన బీసీ గురుకుల విద్యార్థి

విద్యార్థిని అభినందించిన ఎంజేపీటీ బాలుర ప్రిన్సిపాల్ శిరీష

**చౌటుప్పల్.డిసెంబర్ 22. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో 2023 -25 విద్యా సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 982 మార్కులతో ఇంటర్ విద్యను పూర్తిచేసుకుని ఎన్.ఐ.టి లో సీటు పొందిన విద్యార్థి బిలావత్ దిలీప్ ను ప్రిన్సిపాల్ శిరీష సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రాంతానికి చెందిన బిలావత్ దిలీప్ గత సంవత్సరం జరిగిన ఎన్ఐటి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి త్రిపుర అగర్తలో సీటు సాధించి రావడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, ఎంజేపీటీ సొసైటీ కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.బీసీ గురుకులంలో చదివిన విద్యార్థి బిలావత్ దిలీప్ ను ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా కష్టపడి చదవాలన్నారు. బీసీ గురుకులాల్లో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు.విద్యతోనే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థి



బిలావత్ దిలీప్ మాట్లాడుతూ... తాను ఇంటర్ విద్యను ఇదే కళాశాలలో పూర్తి చేసుకున్నానని, కళాశాలలోని లెక్చరర్స్ ఇచ్చిన ప్రోత్సాహం, కోచింగ్ వల్లనే ఎన్ఐటిలో సీటు సంపాదించగలిగానని తెలిపారు. తనను తీర్చిదిద్దిన ప్రిన్సిపల్,కళాశాల లెక్చరర్స్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ గురుకులాలలో క్రమశిక్షణతో కూడిన విద్య ఉంటుందని తనతోటి విద్యార్థులు కూడా కష్టపడి చదవాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో ఏటిపి షబానా బేగం,లెక్చరర్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వెంకేపల్లి సర్పంచ్ గా జయకుమార్ ప్రమాణస్వీకారం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామ సర్పంచిగా ఇమ్మడి జయకుమార్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామ ప్రత్యేకాధికారి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయకుమార్ మాట్లాడుతూ గ్రామంలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్,వెంకేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట చంద్రా రెడ్డి, బాణాల వీరారెడ్డి,పవన్ రెడ్డి, పాల్వాయి పరశరాములు, పాల్వాయి వెంకన్న,పేర్ల గంగరాజు మిర్యాల వెంకన్న సాయి రెడ్డి వెంకట్ రెడ్డి ఎనగందుల సోమయ్య పాల్గొన్నారు.

## జనగాం గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన లోడే రవి (రఘు)గౌడ్

**సర్పంచ్ లోడే రవి కి జ్ఞాపికను అందచేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్**

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 22,(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన లోడే రవి (రఘు) గౌడ్ సోమవారం గ్రామ పంచాయతీలో పదవి స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా విజయం సాధించిన లోడే రఘు గౌడ్ నీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన అనంతరం జ్ఞాపికను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,వార్డు సభ్యులు మంచాల ఏసు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి నరేష్ గౌడ్,గడ్డం అంజయ్య,పంచాయతీ సెక్రటరీ కిషన్ నాయక్,కారోబార్ లోడే యాదయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క సైదులు,బొంగు నవీన్,వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# సేవ చేసి ప్రజల రుణం తీర్చుకుంటా

**నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రాజకీయాలకు అతీతంగా వెలిమినేడు గ్రామ పంచాయతీ ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సోమవారం నాడు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ ల ప్రమాణ స్వీకారోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ తనను ఆశీర్వదించి, మరోసారి సర్పంచ్ గా గెలిపించిన వెలిమినేడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి,సేవ చేసి ప్రజల రుణం తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి అందరి ప్రజా ప్రతినిధుల, అధికారుల సహాయ సహాకారం తీసుకుని పాలక వర్గ ఐక్యతతో ఆదర్శ గ్రామంగా తీర్చాలనే కర్తవ్యం తో పని చేస్తామని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ అమరెందర్ సర్పంచ్ చంద్రారెడ్డి,ఉప సర్పంచ్ అంతటి స్వప్న లతో పాటు ఇతర వార్డు మెంబర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గా పోటీ చేసిన అభ్యర్థులు అంతటి నర్సింహా,బైకాని శ్రీశైలం, మాజీ జడ్ పి టి సి మెంబర్ ఊడగు వసంత వెంకటేశం, మాజీ సర్పంచ్



లు మద్దెల మల్లయ్య,దేశబోయిన మల్లమ్మ, మాజీ యం పి టి సి మెంబర్ లు అరూరి శ్రీను,దేశబోయిన సరస్వతి,మద్దెల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి,ఇతర పాలక వర్గ సభ్యులను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల నాయకులు శీలా రాజయ్య, పంది నరేష్,అరూరి శంభయ్య,దేశబొయిన నర్సింహా తదితరులు శాలువాలతో సత్కరించి , అభినందనలు తెలిపారు.

# ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనే నేను

**నాయకురాలిగా కాదు సేవకురాలుగా పనిచేస్తా..**

**సర్పంచి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచిగా ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,ఉప సర్పంచి గా పల్లె మల్లారెడ్డి,వివిధ వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులను సోమవారం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనను నారాయణపురం గ్రామ ప్రజలు సర్పంచి గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనుండి ఇదే స్ఫూర్తితో గ్రామానికి నాయకురాలిగా కాకుండా ఒక సేవకురాలుగా పనిచేస్తా అన్నారు. పార్టీలకతీతంగా పని చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. స్తానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు ఇతరులు పాల్గొన్నారు.

## గోపరాజుపల్లిలో కొలువుదీరిన కొత్త పాలకవర్గం

**సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన సలిగంజి పృధ్వి**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామ సర్పంచిగా సలిగంజి పృధ్వి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరితో పంచాయతీ రాజ్ కార్యదర్శి నవనీత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సలిగంజి పృథ్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చేసంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చూస్తానని అన్నారు. ఎమ్మెల్యే కుంభం సహాకారంతో గోపరాజుపల్లి గ్రామానికి ఎక్కువ నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు యువకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం ఉన్న వాళ్ళకి పదవి ఉండాలి పదవి ఉన్నవాళ్ళకి మానవత్వం ఉండాలి

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22(క్రైమ్ మిర్రర్):** మానవత్వం ఉన్నవాళ్ళకి పదవి, పదవి ఉన్నవాళ్ళకు మానవత్వం ఉండాలని ఇప్పుడే నిష్కల్మషమైన ప్రజా సేవ చేస్తారని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి... రాష్ట్రంలోనే అత్యధిక రెండవ మెజారిటీతో గెలిపించిన నారాయణపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై, నూతనంగా ఎన్నికైన సర్పంచి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉపసర్పంచి పల్లె మల్లారెడ్డి, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు...అనంతరం ఏర్పాటుచేసిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.. గెలిచిన ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.. నారాయణపూర్ లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడానికి నా పూర్తి సహకారం ఉంటుందన్నారు... పాలకవర్గాన్ని ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన నారాయణపురం ప్రజలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సర్పంచులు పని చేయాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..
- నూతన సర్పంచ్ ల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు.సోమవారం నవాబ్ పేట్ మండలంలోని అత్తాపూర్ గ్రామంలో సంతోష్ రెడ్డి,మాదిరెడ్డి పల్లి గ్రామంలో కిష్టయ్య,దత్తాపూర్ గ్రామంలో బల్వంత్ రెడ్డి,ఏక్ మామిడి గ్రామంలో నర్మద మల్ రెడ్డి, లింగంపల్లి గ్రామంలో శోభ పరమేష్ చారిలు నూతనంగా సర్పంచుల, పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్ పదవి బాధ్యతాయుతమైందని,గెలిచిన సర్పంచ్ ప్రజలందరిని కలుపుకుపోతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని చెప్పారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నూతన ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ప్రజలకు స్వచ్ఛమైన,పారదర్శకమైన, అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా అడుగులు వేయాలని



కోరారు.గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం విరివిగా నిధులు మంజూరు చేసి సర్పంచులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని, రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతంగా ఉన్న చేవెళ్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులంతా సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు.

# డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

**బోరు మరమత్తు పనులు చేయించిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజిగిరి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని బాలసరస్వతి నగర్ కాలనీ లో గత నాలుగు సంవత్సరాల నుండి బోర్ రిపేర్ ఉండడం వల్ల కాలనీ వాసులకు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు జగదీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి చెప్పి బోర్ ని రిపేర్ చేయించి సమస్యను పరిష్కరించారు. సోమవారం కాలనీ వాసులతో బోరుకు పూజ చేసి స్టార్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే కాలనీ వాసుల తో మాట్లాడి కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కృష్ణ యాదవ్, శకుంతల, కమలమ్మ, లలిత, రేణుకా,



సువర్ణ, లలితమ్మ, శాలిని, సన్నీ యాదవ్, శంకర్ రావు,రఘు బాబు, లక్ష్మయ్య, నర్సింహ చారి, మోహన్ రావు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ రావు, రాములు, సతీష్, సుధా,శ్రీకాంత్ మరియు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి అనే నేను

- పెదనెమిల గ్రామ సర్పంచ్ గా

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల పరిధిలోని పెదనెమిల గ్రామపంచాయతీ సర్పంచ్ గా సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్,ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్ తో పాటు వార్డు సభ్యులతో ఎంపిఓ శశికళ ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా శాసనం ద్వారా ఎన్నికైన నేను, పాలకులుగా కాకుండా సేవకురాలిగా సేవలందిస్తానని అన్నారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి గా సేవలందించి వారి రుణం తీర్చుకుంటానని తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాశనపెల్లి మల్లయ్య,మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని సన్మానించిన

- మల్లారెడ్డిగూడెం రజక సంఘం నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మల్లారెడ్డిగూడెం రజక సంఘం ఆధ్వర్యంలో నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు బాతరాజు మల్లేష్, ఐతరాజు కృష్ణ, కడ్తాల చంద్రశేఖర్, కడ్తల ప్రభాకర్ , కడ్తల అనిల్, కడ్తల సాయి, అనగంటి శివమణి, బాతరాజు పవన్ పాల్గొనారు.

# గుజ్జ గ్రామ ఉపసర్పంచిగా

- ఎలిజాల శ్రీను ప్రమాణ స్వీకారం



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుజ్జ గ్రామ నూతన పాలకవర్గం కొలువైంది, గ్రామంలో బిజెపి ఉపసర్పంచిగా ఎలిజాల శ్రీను నియమితులయ్యారు, దశాబ్దకాలంగా పార్టీ కి చేసిన సేవలను గుర్తించి మండలం లోనే అత్యధిక మెజారిటీ 100 ఓట్ల మెజారిటీ అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు, గ్రామంలో 10 వార్డులకు గాను ఎనిమిది వార్డుల మెజారిటీతో ఉపసర్పంచ్ గా ఎలిజాల శ్రీను నియమితులయ్యారు, విజయనందించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ కృతజ్ఞతుడై ఉంటానని అన్నారు,గత దశాబ్ద కాలంలో గ్రామంలో ఎన్నో సేవలు అందిస్తున్న సేవలకు భారీ మెజారిటీ నిదర్శనమని, రాజకీయాల కతీతంగా గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# చందన పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్.డిసెంబర్ 22. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని చందన పాఠశాలలో గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి గణిత దినోత్సవ ఎగ్జిబిషన్ ని ప్రారంభించారు. గణితశాస్త్రం బోధించే టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాలప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ... రామానుజన్1887 తమిళనాడులోని జన్మించారని విద్యార్థులకు తెలిపారు. రామానుజన్ టీటా ఫంక్షన్,విభజన సూత్రాలు, మాక్ తీటా ఫంక్షన్ వంటి వాటిని కనుగొన్నాడని, గణిత శాస్త్రం ప్రతి వ్యక్తిలోమెరుగైన సమస్య పరిష్కారం నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని, తార్కికంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంచుతుందని వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్ కి వివిధ రకాల గణిత శాస్త్ర నమూనాలు, ఆకారాలు ,సంఖ్యల సార్వత్రిక భాషల నమూనాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం గణితశాస్త్ర దినోత్సవం సందర్భంగా గణిత శాస్త్రం మీద క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే స్వప్న, పద్మ, గీత, అర్చన, జి స్వప్న, జగదీశ్వరి, దీప, లావణ్య, తేజ, ఉష ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# వార్డు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు

ఏడవ వార్డు సభ్యులు మేడిపెల్లి నరేష్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి (టేకుమట్ల):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణ పూర్ (టి) గ్రామ పంచాయితీలోని ఏడవ వార్డు సభ్యులుగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన మేడిపెల్లి నరేష్ సోమవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు, గ్రామ ప్రజలు వార్డు మెంబర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు వార్డు ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఏడవ వార్డు గ్రామ ప్రజలకు యువతకు మహిళలకు వృద్ధులకు ప్రత్యేక ధన్యవాదములు, వార్డు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. మరియు గ్రామ సర్పంచ్ గునిగంటి రజిని మహేందర్ ఉప సర్పంచ్ కౌడ గాని నవీన్ నాతోటి వార్డు మెంబర్లు దేవునూరి కావ్య మొకిడి రాజు వైన్యాల రమ్య బందెల రాజేందర్ అచ్చే సంతు ఎలవేణి భాగ్యలక్ష్మి మరియు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వేధింపులు తాళలేక బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ప్రేమించిన వ్యక్తి వేధింపులు తట్టుకోలేక బీటెక్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం అల్మాస్గూడ లో నివాసం ఉండే రూప అశోక్ దంపతుల కుమార్తె అభండాల విహారిక బీటెక్ విద్యార్థిని రాజీవ్ గృహకల్ప లో నివాసం ఉండే కిషోర్ వయస్సు 32 తో ఆరు నెలల క్రితం ప్రేమలో ఉండగా వీరి వివాహానికి కుటుంబ సభ్యులు అంగీకరించినప్పటికీ కిషోర్ ప్రవర్తన తీరు నచ్చకపోవడంతో అతనితో విహారిక మాట్లాడడం మానేయడం జరిగింది. అయినప్పటికీ నిందితుడు కిషోర్ పెళ్లి చేసుకోవాలంటు వేధింపులకు పాల్పడడమే కాకుండా కుటుంబ సభ్యులను కూడా వేధిస్తూ ఫోన్ ద్వారా వేధింపులకు పాల్పడడంతో ఇంట్లోనే ఫ్యాన్ విహారిక ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. కిషోర్ వేధింపులతోనే విహారిక ఆత్మహత్యకు పాల్పడిందంటూ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ బడంగ్ పేట్ లోని ప్రజా భవన్ లో జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో ఉచితంగా మహిళల కోసం నిర్వహించిన వృత్తి విద్యా కోర్సులను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆమె కోరారు. దాదాపు ప్రతి సంవత్సరం కోర్సులు నేర్పించి వారికి సర్టిఫికెట్ల పంపిణీ చేస్తున్న జన శిక్షణ సంస్థాన్ వారికి ప్రత్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ సంస్థ డైరెక్టర్ శ్రీరామ మోహన్, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దీపికా శేఖర్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, కాలని అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల ప్రమాణ స్వీకారం

బాధ్యతలను స్వీకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సూరారం గ్రామ ప్రజా ప్రతినిధులు సోమవారం తమ బాధ్యతలను స్వీకరించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామ ప్రజల సమక్షంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తమ ప్రజా ప్రతినిధులను స్థానికులు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎం తుర్కపల్లి సర్పంచిగా మాసంపల్లి తిరుమలేష్ ప్రమాణస్వీకారం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామపంచాయతీలో సోమవారం ఉదయం నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ మాసంపల్లి తిరుమలేష్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లును స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకారోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు ఘనంగా శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. సర్పంచ్ మాసంపల్లి తిరుమలేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తానని గ్రామంలో నెలకొన్న సమస్యలు అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించే విధంగా పాలకవర్గం మరియు గ్రామ ప్రజల సహకారంతో ముందుకెళ్తాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకటరెడ్డి వెంకటేశం పల్లం స్వామి రాధారపు మల్లేశం కార్యదర్శి శ్రీశైలం వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

పీపల్ పహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రమాణస్వీకారం

నూతన సర్పంచ్ నాగేశ్వరి అశ్విన్ కుమార్ గౌడ్

**చౌటుప్పల్.డిసెంబర్ 22. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం,పీపల్ పహాడ్ గ్రామ నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలను స్వీకరించారు. ప్రమాణ స్వీకారోత్సవ భాగంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్,గ్రామ కార్యదర్శి ల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నాగేశ్వరి అశ్విన్ కుమార్ గౌడ్ తో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు . అనంతరం గ్రామ సర్పంచ్ నాగేశ్వరి అశ్విన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో తనను పీపల్ పహాడ్ సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇకనుండి తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెట్టింపు ఉత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఆమె తెలిపారు. పార్టీలకతీతంగా వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలతో కలిసి పనిచేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లాలోని పది పాఠ శాలలా విద్యార్థులకు కాగజ్న గర్ మైనార్టీ బాలుర గురుకుల బ్లాక్ వన్ లో ఆటల పోటీలు

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ బల్లాలలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠ శాల బ్లాక్ 01 లో ప్రిన్సిపాల్ రోమీ ప్రతిభ అధ్యక్షతన జరిగిన గత మూడు రోజుల క్రీడా మహోత్సవ ములో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మైనార్టీ గురుకుల 10 పాఠశాలల విద్యార్థులకు జరిగిన క్రీడల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొనగా,ముగింపు క్రీడ మహోత్సవ సందర్భంలో గెలుపొందిన జట్లకుబహుమతులు, మెమొంట్లో అందజేయడానికి డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మొహమ్మద్ నదీమ్ ఖుద్దూసి,ఆర్ఎల్సి డాక్టర్ రాజేంద్ర,విజిలెన్స్ అధికారి తాహిరుద్దీన్, ఈ ముగింపు కార్యక్రమా నికి హాజరైనారు.అట్టి తరుణంలో ఈకార్యక్రమానికిఆహ్వానం అందు కున్న కాగజ్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్,జైనుర్, మంచిర్యాల్,చెన్నూర్,నిర్మల్, ఆదిలాబాద్,వివిధ పది మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి, మెమొంటోళ్లు అందజేశారు. అనంతరం డిఎండబ్ల్యూఓ మొహమ్మద్ నదీమ్ ఖుద్దూసి, విజిలెన్స్ అధికారి తాహిరుద్దీన్, ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ మాట్లాడు తూ..గత మూడు రోజుల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 10 మైనార్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల క్రీడా ఆటల పోటీలను కాగజ్నగర్ మైనార్టీ గురుకుల పాఠశాల బ్లాక్ 01 లో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ మూడు రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటల పోటీల నిర్వహించి వచ్చిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బందికి భోజనా లతో పాటు అన్ని రకాల సౌకర్యా లు కల్పించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా ఆటల పోటీలు విజేతలుగా నిలిచిన ఆయా



పాఠశాలల విద్యార్థులకు బీఎండబ్ల్యూ,ఆర్ఎల్సి,విజిలెన్స్ అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్, విద్యా ర్థులతో సహా వచ్చిన ఉపాధ్యాయ సిబ్బందితోవిద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేసి అందజేశామ ని అన్నారు.ఇదే ఉత్సవంతో మైనార్టీ గురుకులాల విద్యార్థులు అన్నింట్లో రానించాలని, క్రీడలతో పాటు ఉన్నత విద్య అభ్యసించా లని, మంచి నడవడిక కలిగి, ఉండాలని అన్నారు.నిత్య జీవితం లో విద్యతో పాటు టెక్నీషియన్ నైపుణ్యం నేర్చుకోవాలని, క్రమ శిక్షణతో ఉండాలని పెద్దలను గౌరవించాలని మంచి అలవాట్లు నేర్చుకొని మంచిగా చదివి ఉన్నత విద్య అభ్యసించి మంచి పదవు లు చేపట్టాలని కాంక్షించారు. కన్నా తల్లిదండ్రుల,చదువుకున్న పాఠశాలకు,విదందించిన గురువు లకు గౌరవంతో పేరు తీసుకురా వాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయం చేసిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని పది మైనార్టీ గురుకుల పాఠశా లల విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే దిశగా శివన్నగూడ...

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** గ్రామ సర్పంచ్‌గా రాపోలు యాదగిరి ప్రమాణ స్వీకారం చేయగా, ప్రత్యేక అధికారి తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ సర్పంచ్‌తో పాటు, గ్రామానికి చెందిన 12 మంది వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం గ్రామంలో రాజకీయ స్థిరత్వంతో కూడిన పాలనకు సంకేతంగా కనిపిస్తోంది. ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచ్ రాపోలు యాదగిరి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి సహాయ సహకారాలతో శివన్నగూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే, తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనుకడుగు వేయబోనని, మాటలకు పనులు తోడయ్యేలా పాలన సాగిస్తామని ఆయన తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతం, త్రాగునీటి సరఫరా, గ్రామ రహదారుల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై, ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, వార్డు సభ్యులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకుంటామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గం కొలువుదీరడంతో శివన్నగూడ గ్రామంలో అభివృద్ధిపై ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకునే నిర్ణయాలు, గ్రామాన్ని స్థిరమైన అభివృద్ధి దిశగా నడిపిస్తాయన్న నమ్మకం గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిట్యాల సబిత యాదిగిరి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మోడిగ నరసింహ, 12 వార్డుల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# శభాష్ సర్పంచ్ సంతోష్ యాదవ్.

**(క్రైమ్ మిర్రర్):** నామినేషన్ వేసిన సమయంలో గ్రామ ప్రజలకు, అంబులెన్సు ఇస్తానని హామీ ఇచ్చిన ఆయన, ప్రమాణ స్వీకారం రోజునే అన్ని సదుపాయాలు కలిగిన అంబులెన్సును, గ్రామ పంచాయతీకి



బహుకరించారు. పేద ప్రజలు ఏ ఇబ్బంది పడకుండా, స్వంత ఖర్చుతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నాడు. తనపై నమ్మకంతో ప్రజలు సర్పంచ్ బాధ్యతలు ఇచ్చిన ఆనందంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. కళాకారుల బృందాలతో, డప్పు చప్పుళ్లతో, మహిళా మణుల నృత్యాలతో, అంగరంగ వైభవంగా వల్లంల సంతోష్ యాదవ్ సర్పంచ్ బాధ్యతలు తీసుకున్నారు. ప్రజల ఆనందాల నడుమ, అభిమానుల జేజేల నడుమ, పెద్దల ఆశీర్వాదాల నడుమ, ఆనంద కేళిలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. సంతోష్ యాదవ్ సర్పంచ్ కావడం పట్ల, ప్రజలు ఆనందాల నడుమ సంబురాలు చేసుకున్నారు. ఊరంతా ఒకే చోట విందును ఏర్పాటు చేసి, ప్రజల కడుపు నింపాడు సంతోష్. యువతను ప్రోత్సహిస్తూ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చిన ఆయన, యూత్ ఐకానిక్ గా నిలిచారు. అమ్మలక్కలకు తమ్ముడిలా అందరిస్తూ, తన వంతు ఏదో ఒక రకమైన సేవలు చేసినందుకు, ప్రజలు సర్పంచ్ పదవిని ఇస్తూ పట్టం కట్టారు. సంతోష్ యాదవ్ గెలుపుతో, గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందుతుందని, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..



## డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పన కు కృషి:

**సునీత రాము యాదవ్**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. సోమవారం డివిజన్ పరిధిలో ని మిర్జాల్‌గూడ రాజ శ్రీనివాస నగర్ కాలనీలో సర్కిల్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రాజా శ్రీనివాస నగర్ కాలనీలో ఆర్ సి సి పైపులైన్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్ ను కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి సహకారంతో గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాజ శ్రీనివాస నగర్ కాలనీలో ఆర్సీసీ పైప్లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి కి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, నర్సింగ్ రావు, కిట్టు తో పాటు రాజా శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రిగూడ సర్పంచ్ గా విరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ బాధ్యతలు.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ టౌన్ సర్పంచ్ గా వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, సోమవారం బాధ్యతలు చేపట్టారు. వేదపండితుల నడుమ, ప్రజల ఆశీర్వాదంతో మర్రిగూడ గ్రామ పంచాయతీ నందు, అధికారుల చేతుల మీదుగా సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్నారు. పదవి లేకున్నా ప్రజలకు ఏదో ఒక రకంగా, సేవలు చేస్తున్న ఈ దంపతులకు, మర్రిగూడ గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదించారు. బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, గ్రామ అభివృద్ధికై కృషి చేస్తామని అన్నారు. వెన్నంటే నడిచిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు, బంధు మిత్రులకు, ఆశీర్వదించిన మర్రిగూడ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మర్రిగూడ గ్రామాన్ని అభివృద్ధి చేసి, ప్రజల ఋణం తీర్చుకుంటామని ఈ సందర్భంగా వారన్నారు..

